క్లుప్తంగా

మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం



మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎండీఎం సభ్యుడు విద్యాసాగర్

రణస్థలం: ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఎండీఎం సోషల్ ఆడిట్ సభ్యులు ఎస్.విద్యాసాగర్ తెలిపారు. మండలంలోని నారువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం సందర్శించి మధ్యాహ్నం భోజనం చేశారు. భోజనం చేసి రుచిగా.. శుచిగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రోజు ఎలా ఉందో ప్రతీరోజు అలాగే ఉండాలన్నారు. హెచ్‌ఎం ఎం.భాస్కరరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్లు ఎస్.సత్యం, పాల రాము, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం



కూరగాయలను విక్రయిస్తున్న దృశ్యం

జి.సిగడాం: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం విక్రయించారు. కూరగాయల సాగులో సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా అధిక దిగుబడులతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అన్నారు. జగన్నాథవలస, సర్వేశ్వరపురం, జి.సిగడాం గ్రామాల్లో సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను తెచ్చి స్పందనకు వచ్చిన ప్రజలకు విక్రయించారు. ఎన్‌ఎఫ్ సంతోషి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు



స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేసిన దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయం వద్ద వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు చొరవతో స్పీడ్‌బ్రేకర్‌ని అధికారులు సోమవారం ఏర్పాటు చేశారు. ఇటీవల ఇక్కడ జరిగిన ప్రమాదంలో సచివాలయం ఉద్యోగిని మృతి చెందిన విషయం విదితమే. ఇక్కడ స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ డీఎస్పీని కోరడంతో ప్రమాదాలను నివారించేందుకు ఏర్పాటు చేశారు. యువనేతకు నగరవాసులు, అటువైపు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పీహెచ్ సూపర్‌వైజర్లను గుర్తించండి



జేసీకి వినతి పత్రం అందజేస్తున్న పీహెచ్ సూపర్‌వైజర్లు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గత పదేళ్లుగా కార్పొరేషన్ పరిధిలోని పీహెచ్ విభాగంలో పనిచేస్తున్న తమకు న్యాయం చేయాలని సూపర్‌వైజర్లు కోరారు. వర్కర్ కేటగిరీలో ఆప్కాస్‌లో చేర్చాలని కోరుతూ స్పందనలో జేసీ నవీన్‌కు, కమిషనర్ చల్లా ఓబులేసుకు సోమవారం వినతి పత్రం అందించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు అన్నారు. అధికారులను కలిసిన వారిలో షణ్ముఖ తదితరులున్నారు.

జల సంఘాలదే బాధ్యత



మాట్లాడుతున్న ఏఈఈ భాగ్యలక్ష్మి

జి.సిగడాం: జల్ జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికీ కుళాయి పనులు, తాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్ల మరమ్మతుల విషయంలో గ్రామ జల సంఘం సభ్యులే బాధ్యత వహించాలని, దీనికోసం ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే తక్షణమే సంఘం బాధ్యత తీసుకోవాలన్నారు.

30న చిన్నజీయరు స్వామి రాక

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని డీసీసీబీ కాలనీలో కొలువై ఉన్న భూ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయానికి త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయరు స్వామి ఈ నెల 30 సాయంత్రం విచ్చేయుచున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ దుంపల సన్యాసిరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారు భక్తులతో అనుగ్రహ భాషణ చేస్తారని భక్తులు, భాగవతులు తప్పనిసరిగా రావాలని కోరారు.

మంచి జరగాలని కోరుకోవాలి



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మహిళలకు చెక్ అందస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- ఆసరా సంబరాల్లో మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: ప్రజల విలువైన ఓటుతో అధికారంలోకి వచ్చేవారు మీకు మంచి జరగాలని కోరుకోవాలని, ప్రజలు కూడా మంచి చేసేవారికి ఓటు వేయాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన మండల కేంద్రంలో సోమవారం.. బందరువానిపేట, కె.మత్స్యలేశం, కళింగపట్నం, వమరవల్లి, తోనంగి, గార, శాలిహుండం, బోరవానిపేట, పూసర్లపాడు, బోరవానిపేట పంచాయితీలకు చెందిన డ్వాక్రా మహిళలతో నాలుగో విడత ఆసరా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2014లో గ్రామాలకు వచ్చిన నాయకులు రుణం కట్టకండి, చంద్రబాబు వస్తాడు, రుణం తీర్చేస్తాడు అని చెప్పి ఓట్లు వేయించుకొని మోసం చేశారన్నారు. అలాంటి నాయకులకు మళ్లీ మరోసారి ఓటు వేసి మోసపోతారా అని ప్రశ్నించారు. 2019లో మీ అందరి ఓటుతో సీఎంగా ఎన్నికైన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా డ్వాక్రా రుణాలను పూర్తిగా తీర్చారన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ కావాలా అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఇదేనని అన్నారు. మమ్మల్ని ఓడించండి అని చెప్పేందుకు వచ్చిన అన్ని పార్టీల నాయకులకు.. మాకు వ్యక్తిగత తగుల్లేవన్నారు. మీకు మంచి చేయడమే వాళ్లు తప్పుగా భావించి మమ్మల్ని ఓడించండి అంటే మీరు నమ్ముతారా అని ప్రశ్నించారు. మీ ఇంటికే వస్తున్న వలంటీరు ఒకటో తేదీ నాటికి



గార: మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు

రూ. 3 వేలు పింఛన్ ఇస్తున్నాడని, మీరు వద్దనుకుంటే అవి ఆగిపోతాయన్నారు. టీడీపీ నాయకులు ఇచ్చే హామీలను ప్రజలు నమ్మవద్దన్నారు. పార్టీ యువనాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు కూడా మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యురాలు మార్పు సుజాతమ్మ, సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, పార్టీ కన్వీనర్ పీస గోపి, మార్పు ధర్మారావు, ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, పీస శ్రీహరిరావు, మళ్ల నారాయణమూర్తి, జల్లు గౌరిపతినాయుడు, ఆరంగి వెంకటరమణమూర్తి, సుగ్గు మధురెడ్డి, బి.లలిత, టి.అప్పలరాజు, కొయ్యాన నాగభూషణం, గనగళ్ల రామారావు యాళ్ల నారాయణమూర్తి, సుంకాన సురేష్, రుప్ప శ్రీనివాసరావు, గొలివి కొండలరావు పాల్గొన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేశాం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేశామని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని పీఎస్ఎన్ఎంహెచ్ స్కూల్‌లో జరిగిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో ఆయన మాట్లాడారు. గతంలో చంద్రబాబుకు అధికారం ఇస్తే ప్రజా ధనాన్ని దోచుకోగా.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం ఇస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెంచారన్నారు. మహిళలను శక్తిమంతులుగా చేసేందుకు అన్ని పథకాలను వారి పేరు మీదనే రూపకల్పన చేశామన్నారు. మహిళల కోసం ఇన్ని చేస్తుంటే ప్రతిపక్షాలు లేనిపోని దుష్ప్రచారాన్ని చేస్తున్నారని.. దీన్ని తిప్పికొట్టాలన్నారు. మహిళల చేతుల్లోనే నిర్ణయాధికారమంతా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌ను సీఎంగా చేసేందుకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో ఏ కార్పొరేషన్‌లో లేని సదుపాయాలను శ్రీకాకుళంలో కల్పించామన్నారు. ఈరోజు అందుతున్న మంచినీటి కోసం గతంలో మంత్రిగా ఉన్నప్పుడే ప్రణాళికలు రూపొందించామన్నారు. రిమ్స్ ఆస్పత్రిలో 900 పడకలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. సమావేశంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, పైడి మహేశ్వరరావు, గుంట జ్యోతి పాల్గొన్నారు.

'ఆసరా'తో మహిళల జీవితాల్లో వెలుగులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ ఆసరాతో మహిళల జీవితాల్లో వెలుగు నిండాయని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని బలగ ప్రధాన మంచినీటి సరఫరా కేంద్రం వద్ద రూ.4 కోట్లతో నిర్మించిన ఇన్ ఫిల్ట్రేషన్ గ్యాలరీ, కలెక్షన్ వెల్, పంప్ హౌస్, వాటర్ వర్క్స్ అభివృద్ధి పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం బలగ, ఆదివారంపేట, ఇలిసిపురం, హడ్కో కాలనీ, శాంతినగర్, రెల్లవీధి తదితర ప్రాంతాలకు చెందిన డ్వాక్రా మహిళలతో ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని వాటర్‌ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆసరా నాలుగో విడత సంబరాల్లో ఆయన మాట్లాడారు. గెలిచినప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక వేరొక మాట చెప్పే ప్రభుత్వం ఇది కాదన్నారు. ఎన్నికల ముందు ఏం చెప్పామో దాన్ని తు.చ.తప్పకుండా అమలు చేశామన్నారు. పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో మహిళలకు డ్వాక్రా రుణాలను మాఫీ చేశారన్నారు. ఈ ఆనందాన్ని మీతో పంచుకునేందుకు, సంక్షేమ పథకాల వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం వివరించేందుకు ఏర్పాటు చేసిన సభలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు అవుతోందని.. ఇప్పటికీ సంక్షేమ ఫలాలు అందుకోని వారిని గుర్తించి వారికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేసిందన్నారు. శ్రీకాకుళం పట్టణంలో రూ. 500 కోట్లు వెచ్చించి 20 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందన్నారు. గతంలో మహిళా సంఘాలకు, రైతులకు చెప్పిన హామీలు చంద్రబాబు నేరవేర్చలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో మరోసారి టీడీపీ నాయకులు వస్తారని..వారిని నమ్మవద్దని కోరారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వానికి మరోసారి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నగర పాలకసంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, ఈఈ పాగిరి సుగుణాకరరావు, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఎం.వి.పద్మావతి, పార్టీ నాయకులు సాధు వైకుంఠరావు, చల్లా శ్రీనివాసరావు, ఆలుగుబెల్లి నాగభూషణరావు, లుకలాపు గోవిందరావు, కె.మోహనరావు, పి.సుగుణారెడ్డి, కామేశ్వరి, ఊన్న నాగరాజు, సుంకరి కృష్ణ, ఎండ రమేష్ పాల్గొన్నారు.

తండేంవలసలో..

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని రాగోలు, గూడేం, సిలగాం శింగువలస, అలికాం, తండేవలస గ్రామాలకు చెందిన మహిళతో తండేంవలస గ్రామంలో ఆసరా సంబరాలను ఏర్పాటు చేశారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరై ప్రసంగించారు. మహిళ జీవితాల్లో వెలుగులు, వారి కుటుంబ ఆర్థిక అవసరాలు తీరాలంటే మరోసారి జగన్ ప్రభుత్వానికే అధికారం ఇవ్వాలన్నారు. పార్టీ యువ నాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ.. మరికొద్ది నెలల్లో జరగనున్న ఎన్నికలకు సిద్ధం కావాలని మహిళలకు పిలుపు నిచ్చారు. ఏ ప్రభుత్వం వల్ల మీరు అభివృద్ధి చెందారో ఆ పార్టీకే మద్దతు ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనువాసరావు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పార్టీ నాయకులు, పొన్నాన కూర్మారావు, బెండు సంజీవరావు, కంచు వసంత, రంధి పాపారావు, మట్ట రాజారావు, చిట్టి రాజారావు, రంధి వాసుదేవరావు, గేదేల శంగల్వరావు, యజ్జల గురుమూర్తి, చిట్టి లక్ష్మణరావు, గొండు బారికవాడు, బొబ్బాది చంద్రమౌళి, ఓటుపల్లి క్రిష్ణ, ఏపీఎం సుజాత, మూల క్రిష్ణవేణి పాల్గొన్నారు.



రుణమాఫీ నాలుగో విడత చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళ ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్లలో స్వయం సహాయ సంఘాల నాలుగో విడత రుణమాఫీ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నాలుగు విడతల్లో 2024 సంఘాల్లో ఉన్న 22,437 మంది సభ్యులకు రూ.69.92 కోట్లు అందజేశామన్నారు. నాలుగో విడతలో రూ.17.48 లక్షలు మహిళల ఖాతాల్లో జమ చేయనున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. పేద ప్రజలకు అండగా వైఎస్సార్‌సీపీ ఉంటుందన్నారు. ఇంటి పట్టాలు, ఆసరా, చేయూత, అమ్మఒడి, జనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు మహిళలకు అందజేస్తూ కుటుంబాల ఆర్థిక ప్రగతికి కృషిచేసినట్లు చెప్పారు. సీఎం జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీసీ, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బల్లాడ హేమమాలినిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, మండల మహిళా అధ్యక్షురాలు గుండ భాగ్యశ్రీ, పంచి రెడ్డి రాంబాబు, ఎంపీడీఓ రమాదేవి, వెలుగు ఏపీ పి.రవికుమార్, ఏపీఎంలు ఆర్.రామ్మూర్తి, ఎ.హరికృష్ణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, నాయకులు కొత్తకోట సూర్యారావు, అంబటి రాంబాబు, నక్క కృష్ణమూర్తి, మాడుగుల మురళీధర్‌బాబా, బగ్గు రాజారావు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



శ్రీకాకుళం రూరల్: ఆసరా చెక్కును అందజేస్తున్న మంత్రి ధర్మాన



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: బలగ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తింపు



జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలతో గ్రామీణ క్రీడాకారులకు గుర్తింపు లభించిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతోనే శారీరక, మానసికోల్లాసం కలుగుతుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. వాలీబాల్ పురుషుల విభాగంలో కొవ్వాడ, కబడ్డీ పురుషుల విభాగంలో సీహెచ్ రాజాం జట్లు ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటాయి. బ్యాడ్మింటన్ మహిళల విభాగంలో జే.ఆర్.పురం, ఖోఖో మహిళ విభాగంలో పాతర్లపల్లి, వాలీబాల్ మహిళల విభాగంలో జీడిపాలెం జట్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. బ్యాడ్మింటన్‌లో మహిళల విభాగంలో జే.ఆర్.పురం, కబడ్డీలో కృష్ణాపురం, క్రికెట్‌లో అల్లివలస జట్టు తృతీయ స్థానం సాధించాయి. మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెద రామినాయుడు, నాయకులు మైలపల్లి కామరాజు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, కొవ్వాడ, సీహెచ్ రాజాం, పాతర్లపల్లి, జే.ఆర్.పురం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు అభినందనలు



గార: క్రీడాకారులతో మంత్రి ప్రసాదరావు, నాయకులు



శ్రీకాకుళం రూరల్: మంత్రి ధర్మానతో ఖోఖో క్రీడాకారులు

గార: నియోజకవర్గస్థాయి 'ఆడుదాం-ఆంధ్రా' మహిళ పోటీల్లో ప్రథమస్థానం సాధించిన గార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులను మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం గారలో అభినందించారు. ఈ మంత్రి మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్ ఉన్నారు.

ఖోఖో విజేతలకు మంత్రి అభినందన

శ్రీకాకుళం రూరల్: తండేవలస గ్రామానికి చెందిన యువకులు ఇటీవల నిర్వహించిన 'ఆడుదాం-ఆంధ్రా' పోటీల్లో నియోజకవర్గం తరపున ఖోఖో క్రీడలో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. వీరిని మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం అభినందించి షీల్డ్‌ను అందజేశారు.

హక్కులు, చట్టాలపై అవగాహన

సారవకోట: ఎస్సీ, ఎస్టీల కోసం ఉన్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సీఐడీ సీఐ కె పైడపు నాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గిరిజన తెగల హక్కులు, చట్టాలపై మహిళా పోలీసులు, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించిన చట్టాలను న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని, వాటిని దుర్వినియోగం చేయవద్దన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు వారి కేసులను వాదించేందుకు లాయర్లను ఏర్పాటు చేస్తున్నాయన్నారు. అనవసరమైన లింక్‌లను క్లిక్ చేయడంతో పలు సైబర్ మోసాలకు గురవుతున్నారని, దీని వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని ఇటీవల జరిగిన పలు కేసులను ప్రస్తావించారు. రుణ యాప్‌లు, ఇంట్లో కూర్చుని మొబైల్‌లో లైక్‌లు చేయడంతో డబ్బు సంపాదించవచ్చు వంటి ప్రకటనలకు యువత ఆకర్షితులై మోసపోతున్నారని, వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నరసన్నపేట సీఐ ప్రసాదరావు, ఎంపీడీఓ రాంబాబు, డీటీ మధుబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ చిన్నమ్ముడు, సీఐడీ ఎస్ఐ ఐ.గోపి, ఎస్ఐ అప్పారావు, హెచ్‌సీ సుధాకరరావు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గోవిందరావు

కొత్తూరు: కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ కళాశాలలు నిలుస్తున్నాయని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎ.గోవిందరావు అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పదిలో మంచి మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాలన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఉత్తమ అధ్యాపకుల నియామకం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ కాలేజీలో ఈ ఏడాది ఎం-సెంట్ కోచింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు పలు రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచారన్నారు. మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు పీఎంఎస్ పథకం ద్వారా రూ.5 లక్షలు మంజూరైనట్లు హెచ్‌ఎం చెప్పారు. పాఠశాల అభివృద్ధికి నాడు-నేడుతోపాటు కేంద్ర ప్రభుత్వం రూ.రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు. అధ్యాపకులు కూడూరు గోవిందరావు, బి.లక్ష్మీనారాయణ, ఎస్.అప్పన్న, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో పారిశుధ్య పనులు

ఎచ్చెర్ల: గ్రామ పంచాయతీ నిధులతో ధర్మవరం గ్రామంలో సోమవారం పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామ పరిసరాలు పరిశుభ్రతతోపాటు కాలువల్లో పూడికలు తీశారు. క్రిమికీటకాలు నశించేందుకు బ్లీచింగ్ చల్లారు. సర్పంచ్ అల్లు కన్నబాబు, పంచాయతీ కార్యదర్శి ఎం.నారాయణమ్మ పర్యవేక్షించారు.



కాలువలను శుభ్రం చేస్తున్న దృశ్యం

జిల్లాలో 40 మంది ఎస్‌ఐలకు స్థానచలనం

శ్రీకాకుళం క్రైమ్ :

జిల్లా పోలీసు శాఖలో 40 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. విశాఖ రేంజి కార్యాలయం నుంచి సోమవారం వచ్చిన ఉత్తర్వుల మేరకు ఎస్పీ జీఆర్ రాధిక ప్రకటన విడుదల చేశారు. వీరిలో శ్రీకాకుళం వీఆర్‌లో ఉన్నవారు 26 మంది కాగా ట్రాఫిక్(01), సీసీఎస్(04), డీఎస్‌బీ(03), డీపీటీసీ(01), పీసీఆర్(01), దిశా(01), కాశీబుగ్గ పీఎస్‌ల్లో అటాచ్డ్‌గా కొంతమంది ఉన్నారు. అలాటెడ్, రిపోర్టెడ్‌గా అనకాపల్లి జిల్లా నుంచి నలుగురు, అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ఇద్దరు, విజయనగరం జిల్లా నుంచి ఒకరు బదిలీపై శ్రీకాకుళం రానున్నారు.

ఎస్‌ఐలు	ప్రస్తుతం పనిచేస్తున్న స్థానం	బదిలీపై వెళ్లనున్న స్థానం
కె.కృష్ణప్రసాద్	సరుబుజ్జిలి	గార
బి.అశోక్‌బాబు	బూర్జ	నరసన్నపేట
పి.సిద్ధార్థకుమార్	విజయనగరం జిల్లా	సంతబొమ్మాళి
ఎం.హరికృష్ణ	శ్రీకాకుళం వీఆర్	శ్రీకాకుళం 2 టౌన్ (1)
ఎస్‌కె ఖాదర్‌భాషా	కాశీబుగ్గ -1	పొందూరు
జి.ప్రభాకరరావు	శ్రీకాకుళం డీపీటీసీ	దిశా పీఎస్
సీహెచ్ స్వామినాయుడు	శ్రీకాకుళం వీఆర్	లావేరు
ఎల్.చంద్రశేఖర్	విశాఖపట్నం సిటీ	బారువ
బి.అనిల్‌కుమార్	శ్రీకాకుళం వీఆర్	మందస
ఎం.ప్రవల్లిక	శ్రీకాకుళం వీఆర్	దిశా పీఎస్
సీహెచ్ హేమంత్‌కుమార్	శ్రీకాకుళం వీఆర్	డీఎస్‌బీ, శ్రీకాకుళం
కె.వెంకటేష్	శ్రీకాకుళం వీఆర్	సీసీఎస్, శ్రీకాకుళం
ఎస్‌పీ రమణ	శ్రీకాకుళం వీఆర్	డీఎస్‌బీ, శ్రీకాకుళం
వి.నేతాజీ	దిశ పీఎస్	డీసీఆర్బీ, శ్రీకాకుళం
వి.గోపాలరావు	శ్రీకాకుళం వీఆర్	వీఆర్, శ్రీకాకుళం
ఎల్.బాలుడు	శ్రీకాకుళం వీఆర్	వీఆర్, శ్రీకాకుళం
ఎస్.కేశవరావు	శ్రీకాకుళం వీఆర్	డీఎస్‌బీ, శ్రీకాకుళం
ఎస్.శ్రీరంగులు	శ్రీకాకుళం వీఆర్	డీఎస్‌బీ, శ్రీకాకుళం
ఎస్.నారాయణ	శ్రీకాకుళం వీఆర్	డీఎస్‌బీ, శ్రీకాకుళం
కె.కృష్ణారావు	శ్రీకాకుళం వీఆర్	డీఎస్‌బీ, శ్రీకాకుళం
ఎస్.కర్రయ్య	శ్రీకాకుళం వీఆర్	పీసీఆర్, శ్రీకాకుళం
కె.మోహనరావు	శ్రీకాకుళం వీఆర్	పీసీఆర్, శ్రీకాకుళం
ఎం.సురేంద్రకుమార్	శ్రీకాకుళం వీఆర్	సీసీఎస్, శ్రీకాకుళం
యు.రాజారావు	అనకాపల్లి జిల్లా	వీఆర్, శ్రీకాకుళం
ఎం.వెంకటరావు	శ్రీకాకుళం వీఆర్	కాశీబుగ్గ ఎస్ఐ-2
షయ్యక్ రషీద్	అనకాపల్లి జిల్లా	వీఆర్, శ్రీకాకుళం
జె.నాగేశ్వరరావు	అనకాపల్లి జిల్లా	డీపీటీసీ, శ్రీకాకుళం
జి.విశ్వనాథం	శ్రీకాకుళం వీఆర్	సీసీఎస్, శ్రీకాకుళం
పి.ప్రసాదరావు	శ్రీకాకుళం వీఆర్	ట్రాఫిక్ పీఎస్
కె.సత్యనారాయణ	అనకాపల్లి జిల్లా	వీఆర్, శ్రీకాకుళం
పి.వారి	శ్రీకాకుళం వీఆర్	ట్రాఫిక్ పీఎస్
పీవీ వెంకటరమణ	శ్రీకాకుళం వీఆర్	శ్రీకాకుళం 2టౌన్(2)
షయ్యక్ మదీనావాలీ	శ్రీకాకుళం వీఆర్	సీసీఎస్, శ్రీకాకుళం
యు.భవాని	అల్లూరిసీతారామరాజు జిల్లా	దిశా పీఎస్
కె.గోవిందరావు	అల్లూరిసీతారామరాజు జిల్లా	సీసీఎస్, శ్రీకాకుళం
డి.సూరిబాబు	శ్రీకాకుళం వీఆర్	సీసీఎస్, శ్రీకాకుళం
కె.నర్సింగరావు	శ్రీకాకుళం వీఆర్	డీఎస్‌బీ, శ్రీకాకుళం
పీడీబీ శంకర్	శ్రీకాకుళం వీఆర్	సీసీఎస్, శ్రీకాకుళం
కె.శ్రీనివాసరావు	విశాఖపట్నం సిటీ	దిశా పీఎస్
పి.మురళీకృష్ణ	శ్రీకాకుళం వీఆర్	డీపీటీసీ, శ్రీకాకుళం